# బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల తొలి జాబితా విడుదల

◆ నాగర్‌కర్నూల్ జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హ్యాట్రిక్ దిశగా..

◆ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే 3వ సారి ◆ కల్వకుర్తి ఎమ్మెల్యే 4వ సారి

◆ కొల్లాపూర్ ఎమ్మెల్యే 2వ సారి ◆ అచ్చంపేట ఎమ్మెల్యే 3వ సారి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 21 ప్రభాతవార్త:** ఉమ్మడి నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌లో సోమవారం ఎన్నికల్లో పోటీ చేసే ఎమ్మెల్యే అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేశారు. తొలి జాబితాలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, కల్వకుర్తి నుంచి ఎమ్మెల్యే గుర్క జైపాల యాదవ్, కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి హర్షవర్ధన్‌రెడ్డి, అచ్చంపేట నియోజకవర్గం నుంచి గువ్వల బాలరాజులకు అదృష్టం వరించింది.

***నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి బయోడేటా...***



పేరు: మర్రి జనార్ధన్‌రెడ్డి , తండ్రి మర్రి జంగిరెడ్డి
జననం : 08-04-1969
స్వగ్రామం: నేరళ్లపల్లి గ్రామము, తిమ్మాజిపేట మండలం
పిల్లలు : ఒక కుమారుడు, ఒక కుతూరు
రాజకీయ జీవితం : 2014-2018 నుంచి ఎమ్మెల్యేగా, 2018 నుంచి ప్రస్తుతం కొనసాగింపు

**కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గుర్క జైపాల్‌యాదవ్ బయోడేటా...**



పేరు: గుర్క జైపాల్‌యాదవ్
తల్లిదండ్రులు : మంగమ్మ బాల్‌రాంయాదవ్
జననం : 25-08-1954
స్వగ్రామం:చల్లపల్లి గ్రామము, తలకొండపల్లి మండలం (ఉమ్మడి కల్వకుర్తి నియోజకవర్గం)
పిల్లలు : ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు
రాజకీయ జీవితం: 1981 గ్రామ సర్పంచ్‌గా 2 సార్లు, 1985 జెడ్పీటీసీ తలకొండపల్లి, 1997 నుంచి 1999 వరకు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్, 1999 మొదటిసారిగా కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే, 2009 ఎమ్మెల్యే, 2018 నుంచిప్రస్తుతం కొనసాగింపు.

**కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి బయోడేటా...**



పేరు: భీరం హర్షవర్ధన్‌రెడ్డి, జననం : 31-08-1978
తల్లిదండ్రులు: బీరం లక్ష్మారెడ్డి బుచ్చమ్మ
స్వగ్రామం: సింగోటం గ్రామం, కొల్లాపూర్ మండలం.
భార్య : భీరం విజయమ్మ,
రాజకీయ జీవితం: టీడీపీ పార్టీతో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన హర్షవర్ధన్‌రెడ్డి, కొన్ని రోజులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పనిచేశాడు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 2014లో తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీఅభ్యర్థిగా పోటీ చేసి తెలంగాణరాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు చేతిలో 10,498 ఓట్ల తేడాతో ఓడిఓయారు. 2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై పోటీ చేసి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిజూపల్లి కృష్ణారావుపై 12543 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2018 ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.

***అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు బయోడేటా...***



అచ్చంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున గత రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించిన ప్రభుత్వ విఫ్,అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధించి అచ్చంపేటలో గులాభి జెండాను ఎగురవేసి రాష్ట్రంలో కొనసాగుతున్న అచ్చొచ్చిన అచ్చంపేట సెంటిమెంట్‌ను నిజం చేయడానికి సీఎం కేసీఆర్ ప్రకటించిన తొలి దఫా అసెంబ్లీ జాబితాలో గువ్వల బాలరాజు పేరు రావడంతో అచ్చంపేట నియోజకవర్గంలోని బీఆర్ఎస్ శ్రేణులు బాణసంచాలు పేల్చి సంబురాలు నిర్వహించారు. 2013లో బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధిగా కొనసాగి 2014 నుంచి 2018 అచ్చంపేట ఎమ్మెల్యేగా, మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తిలో 30-06-1977లో జన్మించారు.
రాజకీయ పార్టీ : భారత రాష్ట్ర సమితి
తల్లిదండ్రులు : రాములు బక్కమ్మ
జీవిత భాగస్వామి : గువ్వల అమల
సంతానం: ఇద్దరు కుమారులు
విద్యాభ్యాసం : 10వ తరగతి వనపర్తి, ఇంటర్ వనపర్తి, న్యూ గవర్నరమెంట్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ. హైదరాబాద్ పి.ఆర్.ఆర్‌లో ఎల్ఎల్ఎం పూర్తి
వృత్తి : భవన నిర్మాణ కార్మికుడిగా కొన్ని రోజులు తండ్రితో పాటు పనిచేశారు.
రాజకీయ విశేషాలు : గువ్వల బాలరాజు 2009 పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి నాగర్‌కర్నూల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి మందా జగన్నాథ్ చేతిలో ఓడిపోయారు. 2014లోజరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అచ్చంపేట శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిక్కుడు వంశీకృష్ణపై 11820 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ టికెట్‌పై అచ్చంపేట నుంచి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిక్కుడు వంశీకృష్ణపై 9441 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గువ్వల బాలరాజు జనవరి 26 2022న నాగర్‌కర్నూల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులయ్యారు.

***తెలంగాణలో ఈసారి అధికారమే లక్ష్యంగా***

# 119 నియోజకవర్గాల్లో ప్రవాస్ యోజన

▸▸ బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

▸▸ కర్ణాటక ఎమ్మెల్యే హెచ్‌కె సురేష్



మాట్లాడుతున్న కర్ణాటక ఎమ్మెల్యే హెచ్‌కె సురేష్

**వనపర్తి టౌన్,ఆగస్టు 21, ప్రభాతవార్త:** తెలంగాణలో ఈసారి అధికారమే లక్ష్యంగా 119 నియోజకవర్గాల్లో ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించాలని కర్ణాటక ఎమ్మెల్యే హెచ్‌కె సురేష్ అన్నారు. సోమవారం పెద్దమందడి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రవాస్ యోజన కార్యక్రమానికి కర్ణాటక ఎమ్మెల్యే హెచ్‌కె సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ అధికారంలోకి రావడం కోసం ప్రతి బీజేపీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు, జాతీయ ఉపాధి హామీ పథకం, ఉచిత రేషన్ బియ్యం, స్వచ్ఛ భారత్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, రైతు వేదికలు, వైకుంఠధామాలు, ప్రధానమంత్రి సడక్ యోజన, ఉజ్వల ఉచిత సిలిండర్లు పంపిణీ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని అన్నారు. అనంతరం బి.కృష్ణ, సబిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో బీజేపీ ప్రత్యమ్నాయ శక్తిగా అవతరిస్తుందని, కాంగ్రెస్ ఎక్కడ ఎలక్షన్లు జరిగినా డిపాజిట్లు రాని సందర్భం ఉందని, పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదని, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూ కబ్జాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్యే హెచ్‌కె సురేష్, కర్ణాటక అధికారప్రతినిధి హేమంత్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, బి.కృష్ణ, ఓబీసీ రాష్ట్ర నాయకులు శ్రీశైలం, పార్లమెంట్ కన్వీనర్ జింకల కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిడి.నారాయణ,జిల్లా కార్యదర్శులు కొత్తకాపు శివారెడ్డి, ముప్పూరు చెన్నయ్య,మండల అధ్యక్షులురమేష్, మైనార్టీ జిల్లా నాయకులు కరీం, జిల్లా కార్యవర్గ సభ్యులుయాదయ్య, కిసాన్ మోర్చా నాయకులు కృష్ణయ్య, విటల్ రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్ధన్,మండల కార్యదర్శి శంకర్, శేఖర్ జిల్లా యువ మోర్చా తిరుపతయ్య,బూత్ అధ్యక్షులు రమేష్,రఘువీర్‌రెడ్డి, పద్మనాభం, మహేష్, రాము, నరేష్, సీనియర్ నాయకులు కృష్ణయ్య యాదవ్, డిజె నరసింహ, కురుమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

■వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి ■పోలీస్ ప్రజావాణికి 12 ఫిర్యాదులు



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ రక్షిత కె.మూర్తి

**వనపర్తి టౌన్,ఆగస్టు 21, ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీరక్షిత కె.మూర్తి ఫిర్యాదుదారుల సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 12 ఫిర్యాదులు అందాయి. ప్రజావాణిలో 6 భూతగాదాలు, 3 భార్య భర్తల ఫిర్యాదులు, 03 పరస్పర గొడవల ఫిర్యాదులు అందాయి.

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

# నకిలీ మద్యంపై ఉక్కుపాదం



# మోపడం వల్లే భారీ ఆదాయం

◆ రాష్ట్రంలో 2598 మద్యం షాపులకు 1,31,490 దరఖాస్తులు

◆ అత్యంత పారదర్శంగా మద్యం దుకాణాల లక్కీడ్రా..

◆ మీడియా సమావేశంలో మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ మద్యం అరికట్టడం వల్లే సర్కారుకు భారీగా ఆదాయం సమకూరు తుందని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నూతన కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. సమైక్య రాష్ట్రంలోనాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ అమ్మకాలు, గుడుంబా, సొంత లేబుళ్ల ద్వారా తయారు చేసే నకిలీ మద్యం ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి వచ్చే మద్యం వల్ల ఆదాయం కోల్పోయే పరిస్థితి ఉండేదన్నారు. రాష్ట్రంలో 2620 మద్యం దుకాణాలు ఉండగా 2598 మద్యం దుకాణాలు టెండర్లు నిర్వ హిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఇందుకుగానూ 131490 దరఖాస్తులు వచ్చాయన్నారు. అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామ న్నారను. కలెక్టర్ల సమక్షంలో లక్కీ డ్రాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ దుకాణానికైనా హైదరాబాద్‌లో టెండర్లు వేసేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. సమైక్య రాష్ట్రంలో మద్యం మీద వచ్చే ఆదాయం వ్యాపారుల జేబుల్లోకే వెళ్లేదని, నకిలీ మద్యం నిరోధించినందుకు ప్రస్తుతం ఆ ఆదాయం సర్కారు ఖజానాకు చేరేలా నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు, అడిషనల్ ఎస్పీ రాములు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు, డీఎస్పీ మహేశ్, సెట్మా మేనేజర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# లక్కీ డ్రా పద్ధతిలో మద్యం దుకాణాల కేటాయింపు పూర్తి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్




లక్కీడ్రా ద్వారా మద్యం దుకాణాలను కేటాయిస్తున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 21 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో 67 మద్యం దుకాణాల కేటాయింపునకు మొత్తం 2531 ధరఖాస్తులను స్వీకరించగా వాటిని స్లేషన్ల వారిగా ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా లక్కీ డ్రా పద్ధతిలో మద్యం దుకాణాలను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ కేటాయించారు. సోమవారం సమీకృత జిల్లా సముదాయ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎక్సైజ్ మరియు అప్కారి శాఖ ఆధ్వర్యంలో లక్కీ డ్రా పద్ధతిలో నిర్వహించగా జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. జిల్లాలో 67 మద్యం దుకాణాల కేటాయింపునకు వచ్చిన మొత్తం 2531 ధరఖాస్తుల లక్కీ డ్రా జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమై టెండర్‌దారుల సమక్షంలో పారదర్శకంగా కొనసాగుతూ సాయంత్రం 5 గంటల వరకు పూర్తయ్యాయి. ఈ లక్కీ డ్రా ద్వారా కేటాయించిన మద్యం దుకాణాల్లో నూతనఅభ్యర్థులు డిసెంబర్ 1 నుండి మద్యం విక్రయించుటకు అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్, ఎఈఎస్ సుధాకర్, నాగర్‌కర్నూల్ సీఐ ఏడుకొండలు, తెల్కపల్లి ఎస్‌హెచ్‌ఓ జనార్ధన్, కల్వకుర్తి ఎస్‌హెచ్‌ఓ శంకర్, అచ్చంపేట ఎస్‌హెచ్‌ఓ కృష్ణ, జిల్లా ఎక్సైజ్ శాఖ సిబ్బంది, టెండర్‌దారులు పాల్గొన్నారు.

# వచ్చే నెల 2న మెగా జాబ్ మేళా..

● 105 కంపెనీలు, 10వేలకు పైగా ఉద్యోగాల కల్పన ● ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెల్లడి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 21, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 2న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీశ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. జాబ్ మేళాలో 105 కంపెనీలతో 10వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈమేరకు నూతన కలెక్టరేట్‌లో మంత్రి కలెక్టర్ జి రవినాయక్‌తో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రంలో జాబ్‌మేళా నిర్వహించి 17 జిల్లాల్లో 32వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాలో గత ఏడాది జాబ్ మేళా నిర్వహించి 2800 మందికి ఉద్యోగం కల్పించినట్లు తెలిపారు. రూ.10వేల నుంచి రూ.లక్ష వరకు జీతం ఉండేలా ఉద్యోగాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్, ఐటీ ఫార్మా, బ్యాంకింగ్, ఇంజినీరింగ్ తదితరరంగాల్లో ఉద్యోగాలు ఉంటాయన్నారు. మహబూబ్‌నగర్ నియోజవకర్గ అభ్యర్థులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా శిక్షణ కూడా ఇస్తామన్నారు. కార్యక్రమంలో సెట్విన్ వేణుగోపాల్, అడిషనల్ ఎస్పీ రాములు, డీఎస్పీ మహేశ్, సెట్మా మేనేజర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# పారదర్శకంగా గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక

- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి - రాజాపూర్ మండలం నాన్‌చేరు తండాలో దరఖాస్తుల పరిశీలన



గృహలక్ష్మి దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకానికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టను న్నట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వెల్లడించారు. రాజాపూర్ మండలం నాన్‌చేరు తండాలో స్వయంగా గృహలక్ష్మి దరఖాస్తులను పరిశీలించారు. దరఖాస్తుదారుల ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించారు. నిజమైన అర్హులకే , ఇల్లు లేని నిరుపేదలకు సొంత జాగ ఉంటే ఇల్లు కట్టుకోవడానికి సర్కార్ రూ.3లక్షలు అందజేస్తున్నదన్నారు. పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సర్కార్ అని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు పరుస్తున్నదన్నారు. గత తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని గమనించాలని, పని చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు.

# 31న నిర్వహించే మొదటి పంపు డ్రైరన్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

● సెప్టెంబర్ 15న రెండు పంపుల ద్వారా పాలమూరు-రంగారెడ్డి నీటిని ఎత్తిపోసేందుకు రంగం సిద్ధం చేయాలి

● సాంకేతికక సమస్యలను అధిగమించి పెండింగ్ పనులను వేగం పెంచాలి

● ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి స్మిత సబర్వాల్



పంపు డ్రైరన్ పనులను పరిశీలిస్తున్న దృశ్యం



అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న స్మిత సబర్వాల్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 21 ప్రభాతవార్త:** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం మొదటి పంపును ఈ నెల 31న డ్రైరన్ నిర్వహించి సెప్టెంబర్15న 2వ పంపు డ్రై రన్‌తో పాటు మొదటి పంపు ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి స్మితా సబర్వాల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కృష్ణా నది పరివాహక ప్రాంతంలో గల నార్లాపూర్ వద్ద నిర్మాణంలో ఉన్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం మొదటి లిఫ్ట్ పనులను అధికారులు ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లతో కలిసి ఆమె పరిశీలించారు. సెప్టెంబర్ 15 నుంచి విడతల వారిగా నార్లాపూర్,ఏదుల,వట్టెం లిఫ్ట్‌ల వద్ద మోటార్లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 15న మొదటి పంపు సెప్టెంబర్ 25న2వ పంపు ద్వారా నీటిని ఎత్తిపోయాలన్న లక్ష్యంతో ముందుకు పోవాలన్నారు. మూడు రిజర్వాయర్ల పరిధిలో విడతల వారిగా నీటి విడుదలకు మూడు లిఫ్టులకు సంబంధించి ఒక్కో లిఫ్టు వద్ద రెండు మోటార్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. నార్లాపూర్‌లోని మొదటి లిఫ్ట్ వద్ద పంపింగ్ మెయిన్ స్విచ్ బోర్డు, మోటార్లను బిగించే వద్ద జరుగుతున్న పనులను ఆమె పరిశీలించి అధికారులతో ఎంత సమయం పడుతుందో అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక పరమైన అంశాలనుత్వరితగతిన పూర్తి చేసుకొని ఎలాంటి సమస్యలు లేకుండా డ్రైరన్‌కు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రాజెక్టు వద్ద జరుగుతున్న విద్యుత్ సబ్‌స్టేషన్, స్విచ్ యార్డ్‌లను స్మిత సబర్వాల్ పరిశీలించారు. అంతకు ముందు నార్లాపూర్ వద్ద గెస్ట్ హౌస్ వద్ద మొదటి లిఫ్ట్‌కు చెందిన అధికారులు ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి కార్యదర్శికి తెలంగాణ రాష్ట్ర ఎత్తిపోతల ప్రాజెక్టుల సలహాదారు పెంటారెడ్డి ఇప్పటి వరకు జరిగిన పనులు చేపట్టాల్సిన ఇతర పనుల గురించి వివరించారు. **పర్యావరణ అనుమతులపై అభినందన:** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్రం పర్యావరణ అనుమతులు ఇవ్వడాన్ని ఆమె హర్షిస్తూ ఇందు కోసం కృషి చేసిన అధికారులను సీఎంఓ కార్యదర్శి స్మిత సబర్వల్ అభినందించారు. తిమ్మాజిపేట మండలం గుమ్మకొండ గ్రామ పరిధిలో పాలమూరు-రంగారెడ్డి 12 ప్యాకేజీ పరిధిలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులను ఆమె పరిశీలించి ఈ నెలఖారునాటికి పూర్తి చేసి పాలమూరు-రంగారెడ్డి నీటి విడుదలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జరుగుతున్న పనుల వివరాలను అడిగి ఆమె తెలుసుకున్నారు. ఇప్పటి వరకు జరిగిన పనులపై ఆమె సంతృప్తి వ్యక్తి పరిచారు. ఆమె వెంట నీటి పారుదల ఎత్తిపోతల పథకం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పెంటారెడ్డి, ఈఎన్సి మురళీధర్‌రావు,నాగర్‌కర్నూల్ రెవెన్యూఅదనపు కలెక్టర్ సీతారామారావు, పాలమూరు-రంగారెడ్డి నాగర్‌కర్నూల్ చీఫ్ ఇంజనీర్ హమీద్‌ఖాన్, మహబూబ్‌నగర్ చీఫ్ ఇంజనీర్ రమణారెడ్డి, ఎస్ఈలు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్,చక్రదరన్,ఈఈలు శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరావు, డీఈలు అమర్‌సింగ్, లోకిలాల్ తదితరులు ఉన్నారు.

# లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

● వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి టౌన్,ఆగస్టు21, ప్రభాతవార్త:** ఎక్సైజ్ పాలసీ 2023-25 సంవత్సరానికి గాను జిల్లాలోని 37 ఎక్సైజ్ దుకాణాలను 1341 మంది అర్జీదారుల సమక్షంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ లాటరీ పద్ధతి ద్వారా కేటాయించారు. సోమవారం ఐడివోసి సమావేశ మందిరంలో ఎక్సైజ్ దుకాణాల కేటాయింపు జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హెచ్ దత్తు రాజు గౌడ్, జిల్లా ఎక్సైజ్ అధికారి ప్రభు వినయ్ కుమార్,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ , ఎక్సైజ్ సిబ్బంది దుకాణాలఅర్జీదారులు పాల్గొన్నారు. రిజర్వేషన్లు కేటాయించిన షెడ్యూల్డ్ కులాలకు 5 దుకాణాలు , షెడ్యూల్ తెగలు 1,గౌడ కులస్తులకు4 దుకాణాలు,జనరల్ కేటగిరిలో 27 దుకాణాలకు అర్జీదారుల సమక్షంలో లక్కీడిప్ ద్వారా ఎంపిక చేశారు. లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాలు పొందిన వారు పాలసీ నిబంధనల ప్రకారం 1/6 నిధులు 22 ఆగస్టు వరకు గడువు లోపల డిపాజిట్ చేయాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుంది. మద్యం షాపుల ఎంపికఅనంతరం డిప్యూటీ కమిషనర్ దత్తు రాజుగౌడ్ మాట్లాడుతూ...2023-25 ఎక్సైజ్ విధానం ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడానికి దిగువస్థాయి సిబ్బందితో పాటు మినిస్టీరియల్ సిబ్బంది కృషి ఎంతగానో ఉందని ఆయన కొనియాడారు.



హాజరైన మద్యం టెండర్‌దరఖాస్తుదారులు



లాటరీ పద్ధతి ద్వారా మద్యం షాపులను కేటాయిస్తున్న జిల్లా కలెక్టర్

# వనపర్తి అభివృద్ధిని కొనసాగిస్తా

- వ్యవసాయరంగంలో వనపర్తిని అగ్రస్థానంలో నిలబెడతా..
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



**వనపర్తి టౌన్,ఆగస్టు 21, ప్రభాతవార్త:** గత ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించి మీరిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని, వనపర్తి జిల్లా అభివృద్ధిని కొనసాగించడానికి ప్రజలు మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వనపర్తి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మరోసారి టికెట్ ప్రకటించిన నేపథ్యంలో మంత్రి నిరంజన్‌రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... జిల్లా ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే వనపర్తి అభివృద్ధిని కొనసాగిస్తానని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో వనపర్తిని అగ్రస్థానంలో నిలబెడతానని ఆయన అన్నారు. విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయం, ఉపాధి రంగాలలో వనపర్తిని అభివృద్ధి చేశానని ఆయన తెలిపారు. లక్షలకు పైగా ఎకరాలకు సాగునీరు తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. దశాబ్దాలుగా వనపర్తి ప్రజల కల రహదారి విస్తరణ పూర్తి కావస్తున్నదని, ప్రతి గ్రామం , తండాలకు బీటీ రహదారులు తీసుకువచ్చానని ఆయన తెలిపారు. మిగిలిపోయిన సమస్యలు భవిష్యత్తులో పరిష్కరిస్తానని మంత్రి అన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు..

**- పుట్టలలో పాలు పోసిన భక్తులు - ఆకర్షణగా నిలిచిన కొత్తజంటలు**

**దేవరకద్ర,ఆగస్టు 21 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో సోమవారం నాగుల పంచమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది మండలంలో నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగులపుట్టకు ఆనవాయితీ ప్రకారం ఆయా గ్రామాలలో పాము పుట్టలకు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన వధూవరులు వచ్చి పాము పుట్టలకు పాలు పోయడం ఆకర్షణంగా నిలిచింది. ఈ సందర్భంగా వేడుకల్లో కొత్తజంటలు ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా దేవరకద్రతో పాటు డోకూర్,గోపన్‌పల్లి,కౌకుంట్లలలో ప్రత్యేక పూజలు నిరహించారు.



## మక్తల్ మళ్లీ చిట్టెం రామన్నకే..

**అమరచింత ,ఆగస్టు 21, ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పనితీరును పరిశీలించిన ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం మళ్లీ మక్తల్ నియోజకవర్గం అభ్యర్థిగా చిట్టెం రామన్నకే అవకాశం కల్పించినందుకు టీఆర్ఎస్ పార్టీ నాయకులు అమరచింత బస్టాండ్‌లో బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, అక్కల నరసింహులు గౌడ్, ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ ఎస్ఎ రాజు, టీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజు, తోకలి రమేష్, రాజేందర్, టీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ శివ, తెలుగు రమేష్, కమలాకర్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాలరాజు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం..

**- బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ కుమార్ రెడ్డి**

**వనపర్తి టౌన్ ,ఆగస్టు 21, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామానికి చెందిన టంకరి బాలరాజు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని వనపర్తి బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ కుమార్ రెడ్డి తెలిపారు. గత కొంతకాలంగా మహబూబ్ నగర్ జిల్లాలో జియో కార్యాలయంలో ఉద్యోగం చేస్తున్న బాలరాజు ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో తిరిగి సొంత గ్రామమైన అల్వాల గ్రామానికి వస్తుండగా జానంపేట దగ్గర ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. టంకరి బాలరాజు మృతి చెందిన విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గం ఎన్నికల సమన్వయ కర్త వంగూరు ప్రమోద్ కుమార్ రెడ్డి మృతుడు బాలరాజు ఇంటికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. బాలరాజు కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని మనోధైర్యం ఇచ్చారు. బాలరాజు కుటుంబ ఆర్థిక పరిస్థితులను తెలుసుకుని దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్వాల సర్పంచ్ సువర్ణ జగన్మోహన్ రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, తిమ్మారెడ్డి , వెంకట్ రెడ్డి, వెంకటన్న, బాలకృష్ణ గ్రామ ప్రజలు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జామియా మసీదు పట్టా భూమిని వక్ఫ్ బోర్డు నుండి తొలగించాలి..

**అమరచింత,ఆగస్టు 21, ప్రభాతవార్త:** అమరచింత పట్టణంలోని జామియా మసీదుకు చెందిన 2.15 ఎకరాల పట్టా భూమిని వక్ఫ్ బోర్డు నుండి తీయాలని సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం జరి గింది. ఈ సందర్భంగా జామియా మసీ దు సహాయ కార్యదర్శి తౌఫిక్ మాట్లా డుతూ... మసీదు నిర్వహణ కొరకు 2.15 ఎకరాల పట్టా భూమిని 1993 లో మాజీ శాసన సభ్యులు మురళీధర్ రెడ్డితో ముస్లింలు కొనుగోలు చేసుకుని రిజిస్టర్ చేసుకోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన పట్టా పాసు పుస్త కంతో పాటు రెండు సంవత్సరాల వరకు రైతు బంధు డబ్బులు కూడా పడ్డాయని ఆయన అన్నారు. రెండు సంవత్సరాల క్రితం ధరణి పేరుతో రెవెన్యూ అధికారులు తప్పిదం చేసి ఎవరికీ నోటీసులు ఇవ్వకుండా జామియా మసీదు భూమిని వక్ఫ్ బోర్డులో కలపడం జరిగిందని ఆయన అన్నారు. ఈ భూమిని వక్ఫ్ బోర్డు రికార్డులలో కూడా లేదని అధికారులు ధృవీకరించారని తెలిపారు. ఇప్పటికీ కలెక్టర్‌కు నాలుగుసార్లు వినతిపత్రాలు ఇచ్చామని తెలిపారు. కలెక్టర్ స్పందించి వనపర్తి ఆర్డీవో తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు.



## ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి సీటు ఖరారు పట్ల బీఆర్ఎస్ పార్టీ నాయకుల సంబురాలు..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 21 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్ సోమవారం నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేరును ఖరారు చేయడంతో జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాణసంచాలు కాల్చి సంబురాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి 2 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, మూడోసారి మర్రి జనార్ధన్‌రెడ్డికి విజయాన్ని అందించేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సంబురాలు నిర్వహించుకున్న వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## ఈవీఎంతో ఓటు హక్కు వినియోగంపై అవగాహన..



**కల్వకుర్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని పీబీఎస్ వృద్ధాశ్రమంలో సోమవారం పీబీఎస్ నిర్వాహకులు పి.వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈవీఎంతో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సీడీపీఓ వెంకటమ్మ హాజరై ఈవీఎంతో ఓటు హక్కు వినియోగంపై ఓటర్లకు తమ ఓటు హక్కు వినియోగించుకునే తీరును అర్థమయ్యేలా వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఈవీఎంపై ఓటు వేసేటప్పుడు కేంద్రంలో అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పుడు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా ఉండేందుకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఓటు వేసే సమయంలో టెన్షన్‌కు గురై తన ఓటు ఎటు పడిందోననే సందేహాలు లేకుండా ఉండేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు లక్ష్మి, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యమ్మ, సుజాత తదితరులు ఉన్నారు.

# నేడి నుండి వాసవిమాత వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు..

**- ఏర్పాట్లు పూర్తిచేసిన నిర్వహకులు - సుభ్రపాత సేవతో ఉత్సవాలకు శ్రీకారం**

**దేవరకద్ర,ఆగస్టు 21 ప్రభాతవార్త:** దేవరకద్రలో కొలువుదీరిన ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి సప్తమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు మంగళవారం నుండి అంగరంగా వైభవంగా ప్రారంభకానున్నాయి. ప్రతి ఏడాది అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు నిర్వహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 24న ఈ బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

**సుభ్రపాత సేవతో ఉత్సవాలు ప్రారంభం..**

ఈ సందర్భంగా ఉత్సవాలలోని మొదటిరోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిదిలో భహ్మముహూర్తంలో అమ్మవారి బ్రహ్మశ్రీ అలయ ప్రధాన అర్చకులు తరిమల హరిశంకరశర్మ అధ్వర్యంలో సుభ్రపాత సేవతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. అలాగే అదేరోజు గణపతి పూజా ధ్వజారోహణం, పుణ్య హవచనం, నవగ్రహ మంటపారాధన, ప్రధాన దేవతఅవహవనం, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ తదితర పూజా కార్యక్ర మాలను నిర్వహించనున్నారు. అలాగే ఈనెల 23న భుధవారం ఉత్సవాల చివరిరోజు అలయంలో ఉండే ఉపదేవతా మూర్తులకు అభిషేకం, నిత్యార్చన, అష్టోత్తర కలశారాధన, అష్టోత్తర ఘటాభిషేకం, పంచామృతాభిషేకం, పంచాభిషేకంతో మహామంగళహారతి తదితర పూజలను నిర్వహిస్తారు. అలాగే విశేష ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని రకరకాల పూలతో పాటు వివిధ బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరిస్తారు. కావున అమ్మవారి ఈ భహ్రోత్స వాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి, మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి, జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లు కోరారు. అధికసంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం





దేవస్థానం ప్రధాన ముఖద్వారం, అలంకరణలో వాసవి అమ్మవారు

# 100 అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకొని హ్యాట్రిక్ సాధిస్తాం...

**-కల్వకుర్తి ప్రజల తరుపున సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు**

**వెల్దండ, ఆగస్టు 21 ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల్లో 100 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకొని హ్యాట్రిక్ సాధిస్తామని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన తొలి జాబితాలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సీటు సంపాదించిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకొని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తొలి జాబితాలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పేరు ఖరారు చేయడంతో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల తరుపున సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 14 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను ఎంపిక చేశారని, తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత 76 సంవత్సరాల చరిత్రలో జరగని అభివృద్ధి 9-10 సంవత్సరాల కాలంలో సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన పథకాలు సబ్బండ వర్గాల ప్రజలకు అందించారన్నారు. దేశ ప్రజలందరు బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పాలన వైపు చూస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు కైవసం చేసుకొని మరోసారి పార్టీని అధికారంలోకి తీసుకొస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. అదే విధంగా వెల్దండ మండలం భైరాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ దార్లకుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు టికెట్ కేటాయించడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఉప సర్పంచ్ నిరంజన్, నాయకులు క్యాసారపు వెంకటయ్య, తిర్మల్‌రావు, జ్యోతి నిరంజన్, బాల్ లక్ష్మయ్య, ప్రభాకర్, కృపానందం, జంగిలి యాదగిరి, ప్రసాద్, దేవేందర్, సామేల్, ఆనంద్, జంగయ్య, హన్మంతు, నర్సింహ్మా, బాలరాజు, రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వంకోసం ప్రదీప్‌కుమార్‌గౌడ్ దరఖాస్తు

**దేవరకద్ర,ఆగస్టు 21 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వంకోసం దేవరకద్రకు చెందిన టీపీ సీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ సోమవారం దరఖాస్తు చేసుకొన్నారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ పార్టీ నాయకులు, తన అనుచరులతో కలసి హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌కు వెళ్ళి కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వంకోసం దరఖాస్తు చేసుకొన్నారు. ఈ సందర్భంగా నాయకులు పెద్దఎత్తున నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబిసి ప్రధానకార్యదర్శి వేణుగోపాల్, టీపీసీసీ ఆర్గనై జింగ్ కార్యదర్శి రాధాకృష్ణరెడ్డి, ఎన్ఎస్‌యూఐ ప్రధానకార్యదర్శి అక్బర్, మహబూబ్‌నగర్ జిల్లా ఓబిసి అధ్యక్షుడు బాలచందర్‌గౌడ్, దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కిరా ఘవేంద్రగౌడ్, దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ సెల్ కాంగ్రెస్ నేత షఫిఅహ్మద్, దేవరకద్ర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుర్వరాందాసు, చిన్నచింతకుంట మండల కోఆప్షన్‌సభ్యుడు మహమూద్, భూత్‌పూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోవర్ధన్‌గౌడ్, మహబూబ్‌నగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శులు ఫసియోద్దీన్, రెహమత్, కొత్తకోట మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు నారోత్తంరెడ్డి, మూసాపేట మండలం అధ్యక్షుడు శెట్టిశేఖర్, నాయకులు నాగిరెడ్డి, ఖజామైనద్దీన్, నిరంజన్, కొత్తశ్రీను, చెన్నాల్‌గౌడ్, కృష్ణయ్య, అంజనేయులు, యూత్‌కాంగ్రెస్ నాయకులు కావలి అశోక్‌కుమార్, హర్షద్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీభన్ వద్ద దరఖాస్తు చూయిస్తున్న ప్రదీప్‌కుమార్‌గౌడ్

# పాములపై అవగాహన కల్పించిన కృష్ణసాగర్

**వనపర్తి టౌన్,ఆగస్టు21, ప్రభాతవార్త:** నాగులచవితి పర్వది నాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయం ఆవరణంలోని నాగప్రతిష్ఠ విగ్రహాలకు పాలు పోయడానికి వచ్చిన భక్తులకు పాములపై సాగర్ స్నేక్‌సొసైటీ అధ్యక్షులు కృష్ణసాగర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృష్ణ సాగర్ మాట్లాడుతూ... పాములు మాంసాహార జీవులు అని, అవి ఆహారంగా కప్పలు, ఎలుకలు, పక్షులు, బల్లులు, ఇతర చిన్న ప్రాణులను ఆహారంగా తింటాయని, పాములు పాలు తాగడం పూర్తిగా తప్పు అని ఆయన పేర్కొన్నారు. పాములు పట్టే వాళ్ల అడవుల నుంచి తెచ్చిన పాములను చాలా రోజులు ఆకలితో , దాహంతో ఉంచుతారని, తద్వారా నాగ పంచమి రోజున అవి ఏదైనా తింటాయి, తాగుతాయని, చాలా రోజులు ఆకలితో ఉండడం వల్ల అవి పాలు కూడా తాగుతాయని, , దీంతో వాటి నోటికి గాయమ వుతుందని పేర్కొన్నారు. పాములు పాలు తాగడం వల్ల వాటి ఊపిరితిత్తులు, పేగులు దెబ్బతింటాయని , తరువాత కొన్ని రోజుల తరువాత అవి చనిపోతాయని ఆయన తెలిపారు.



అవగాహన కల్పిస్తున్న సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణసాగర్

# స్వీపర్లకు మద్ధతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వనపర్తిటౌన్,ఆగస్టు21,ప్రభాతవార్త:** తెలంగాణరాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్లుగా పనిచేస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.1600 వేతనం ఇస్తు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పెట్టుకుని గత 30 సంవత్సరాల నుండి చేస్తున్న వారికి కేవలం రూ.4వేలు వేతనం ఇచ్చి మమ అనిపిస్తున్నదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ విమర్శించారు. సోమవారం ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లకు మద్ధతు తెలిపి మాట్లాడారు. కేసీఆర్ సర్కారు వచ్చిన తరువాత ఔట్ సోర్సింగ్ , కాంట్రాక్టు ఉద్యోగాలే ఉండదని ప్రగల్బాలు పలికి కేసీఆర్ నేడు ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లను రోడ్డున పడేశాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఖచ్చితంగా స్వీపర్లకు మంచి గౌరవ వేతనం ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి జిల్లానాయకులు చీర్లజనార్ధన్, మైనార్టీ అధ్యక్షులు సమ్మద్మియా, వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట నారాయణ, పట్టణయూత్ అధ్యక్షులు రాగి అక్షయ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ బాబు, బీసీ సెల్ అధ్యక్షులు మన్యంకొండ, సీని యర్ నాయకులు పాండురావు, రామ్‌రెడ్డి, ఎల్లయ్య, ఆసిఫ్, కేశవులు, బాలరాజు, సింగోటం శ్రీకాంత్, రఘుపతి, ఆంజనేయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్

# బాలలకు ఆపద వస్తే వెంటనే 1098ను సంప్రదించాలి

**వనపర్తి టౌన్ ,ఆగస్టు 21, ప్రభాతవార్త:** 0-18 ఏళ్ల బాలలకు ఆపద వస్తే వెంటనే 1098 ను సంప్రదించాలని, బాల రక్షక్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ప్రాజెక్టు కో ఆర్డినేటర్ శైలజ పేర్కొన్నారు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ శైలజ మాట్లాడుతూ... సచ కేంద్రం తరహాలో నిరంతరాయంగా సేవలు హెల్ప్ లైన్ నంబర్ 1098కు ఫోన్ చేస్తే చాలు వాహనంలో వెళ్లి రక్షణ కల్పించనున్న సిబ్బంది ఏ ఆధారం లేని పిల్లలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం పుట్టగానే తల్లి ప్రేమకు దూరమైన పిల్లలు కొందరు, కన్న వారు దూరమై అనాథలుగా మారుతున్న వారు మరికొందరు అమ్మా నాన్న మందలించారని ఇండ్ల నుండి వెళ్లిపోయి దూరంగా ఉంటున్న వారు ఇంకొందరు ఇలాంటి అభాగ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఆపన్న హస్తం అందిస్తున్నదని, బడికి వెళ్లాల్సిన ప్రాయంలో పనుల్లో మగ్గిపోతున్న చిన్నారుల కోసం సర్కారు ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుండగా, తాజాగా సచ కేంద్రం తరహాలో నిరంతరాయంగా సేవలు అందించేందుకు బాల రక్షక్ వాహనాన్ని అందుబాటులోకి తెచ్చిందని, బాల కార్మికులు 18 సం.ల లోపు సాధారణ పాఠశాలలో చేరి చదువుకోవాల్సిన వయసు సామార్థ్యానికి ఆటంకం కలిగించి మానసికంగా, శారీరకంగా సామాజికంగా నైతికంగా హాని కలిగించే పని ద్వారా పిల్లల శ్రమ దోపిడి చేయడాన్ని బాల కార్మికుల వ్యవస్థగా పిలవబడుతుందని అన్నారు. చిన్నారులు వారి బాల్యాన్ని చదువుకునే అవకాశాన్ని కోల్పోవడం జరుగుతుందని, తద్వారా వారు భవిష్యత్తులో అనేక రకాల నష్టాలు ఎదుర్కొవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ రవి, చైల్డ్ హెల్నప లైన్ కౌన్సిలర్ రాజేష్, కళాశాల ప్రిన్సిపాల్ అరుణ, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## కౌకుంట్ల శివాలయంలో అఖండ దీరాపాధన..

**దేవరకద్ర,ఆగస్టు 21 ప్రభాతవార్త:** కొత్త కౌకుంట్ల మండల కేంద్రంలో సోమవారం స్థానిక శివాల యంలో అఖండదీరాపాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రావణమాసం సందర్భంగా ఈ పూజా కార్య క్రమాన్ని ప్రార ంభించారు. అలాగే శివాలయంలో శివలింగానికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పూజారి మంతం సురేస్వామి అధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కంచె శంకరయ్య, కుమ్మరి వెంకటయ్యలతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## అర్హులైన వారికి దళితబంధు ఇవ్వాలి..

**ప్రజావాణిలో విన్నవించిన మద్దిగట్ల నిరుద్యోగ యువకులు**

**వనపర్తి టౌన్ ,ఆగస్టు 21, ప్రభాతవార్త:** పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన నిరుద్యోగ యువకులు, వికలాంగులు, వితంతువులు 30 మంది దళితబంధు పథకం మంజూరు కు దరఖాస్తు చేసి ప్రజావాణిలో అందించారు. జిల్లా కలెక్టర్, మంత్రి గ్రామాలలో గ్రామసభ ఏర్పాటు చేసి చర్చించి అర్హులైన వారికి దళితబంధు పథకం అమలు చేయాలని వారు కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో 53 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసిన నత్తి సుధాకర్ మహారాజ్, ఈశ్వర్, శ్యామ్ సుందర్, భార్గవి, జ్యోతి, రేణుక ఆంజనేయులు, రఘువర్మ, రాజు, నాగేంద్రం, నాగరాజు, విజయ్, చెంద్రాయుడు, మన్యంకొండ, మహేష్, కేశవులు, రాజశేఖర్, రాములు, శివాజీ, శ్రీను, మోజర్ల దయాకర్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు..

**ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్‌ప్యాకెట్స్‌అందజేత**

**వనపర్తి టౌన్ ,ఆగస్టు 21, ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ కేంద్రంలో మెగాస్టార్ చిరంజీవి 68వ పుట్టిన రోజు వేడుకలు మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామ థియేటర్ దగ్గర ఒక రోజు ముందుగా అడ్వాన్స్ బర్త్ డే శుభాకాంక్షలు తెలుపుతు ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం బర్త్ డే సెలబ్రేషన్ సేవా కార్యక్రమంలో భాగంగా అక్కడి నుండి వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమాన సంఘం జిల్లా నాయకులు , జన సేన కోఆర్డినేటర్ ముకుంద నాయుడు , మెగా అభిమాన సంఘం గౌరవ అధ్యక్షులు కంప్యూటర్ భాస్కర్, జిల్లా అధ్యక్షులు నాగరాజు, శ్రీరామ థియేటర్ మేనేజర్ శేఖర్, అభిమాన సంఘం నాయకులు రాజు ఆర్ట్స్, కరుణాకర్, ప్రభు, వెంకటయ్య పాల్గొన్నారు.



## గుజరాత్ పర్యటకు ఎంపికైన ఉపాధ్యాయుడు..

**వనపర్తిటౌన్,ఆగస్టు21,ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణవాసి ప్రాథమికొన్నత పాఠశాల రామకృష్ణాపురం కొత్తకోట మండలం ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న మురళి కృష్ణ తెలంగాణ రాష్ట్ర విద్యా పరి శోధన శిక్షణ సంస్థ హైదరాబాద్ డైరెక్టర్ ఆదేశానుసారం ప్రొఫెసర్ తహసిన్ సుల్తానా నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంనుండి 16మంది ప్రతినిధుల బృందంలో ఒకరికిగా ఎంపికయ్యారు. ఈ బృందం ఈనెల 22 నుండి 23వ వరకు ఐఐటీ గాంధీ నగర్ గుజరాత్‌ను సందర్శించి అక్కడ ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ కార్యక్రమంలో మెరుగైన అభ్యసన ఫలితాలను సాధించుటకు ఉపయోగించే బోధన ఉపకరణాల పనితీరుపై అవగాహన శిక్షణ తీసుకుని వాటిని తెలంగాణలో అమలు పరుచుటకు సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపికైన మురళికృష్ణను జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, ఏడి నరహరి, సూపరింటెండెంట్ కొత్తకోట ఎం ఈవో కృష్ణయ్య, గ్రామస్తులు, ఎస్‌జిటీ యూనియన్‌నాయకులు అభినందనలు తెలిపారు.



## ఏకలవ్యలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ధరఖాస్తుల స్వీకరణ

**వెల్దండ,ఆగస్టు21 ప్రభాతవార్త:** మండలంలోని గుండాల గ్రామంలో ఏకలవ్యలో రెసిడెన్సీయల్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులలో మిగిలిపోయిన సీట్లకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సరస్వతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీట్ల భర్తీకి గాను బాలుర విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉందని, 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక జిరాక్స్ కాపీలతో 23నాడు ఏకలవ్య రెసిడెన్సీయల్‌లో హాజరు కావాలన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శ..

**వెల్దండ, ఆగస్టు 21 ప్రభాతవార్త:** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కిసాన్‌మోర్చా మండల ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి సతీమణి ఇటీవల మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని సోమవారం బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి, మాజీ జెడ్పీటీసీ కండె హరిప్రసాద్‌లు పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అంజన్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యేగా బీరం హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపిస్తాం ..

**ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్**



**వీపనగండ్ల,ఆగస్టు21, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం ప్రకటించిన ఎమ్మెల్యే జాబితాలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రకటించినందుకు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలైన రైతుబంధు, రైతుభీమా, దళితబంధు, ఆసరా పింఛన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, గృహలక్ష్మి లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు ప్రవేశ పెట్టారని అన్నారు. అదే విధంగా 2018 ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు రైతులకు రూపాయ లు లక్ష రుణమాఫీ చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని , కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో ఇబ్బంది పెట్టిన తెలంగాణ ప్రభుత్వమే రైతులకు ఇబ్బంది కాకుండా ధాన్యం కొనుగోలు చేసిందని దేశానికి అన్నపూర్ణగా తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని కావునా వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ తరపున టికెట్ కేటాయించినా అందరి ఆపద్బాంధవుడు, ప్రజల సమస్యలు తెలుసుకుని

## విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ప్రొగ్రెస్ రిపోర్ట్ అందజేయుట : ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త:**నమ్మకంతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్న కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంతో విశ్వాసం నమ్మకంతో మీ తల్లదండ్రులు కళాశాలలో అడ్మిషన్ చేయించిన విద్యార్థులకు బాధ్యతగా విద్యాబుద్దులు బోధిస్తూ క్రమశిక్షణ దేశభక్తిని నేర్పిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతనత్వంతో అధ్యాపకులు అహర్నిశలు చేస్తున్న కృషిని ప్రిన్సిపాల్ మనస్ఫూర్తిగా అభినందించారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా రాష్ట్రంలో ఏ కళాశాలలో లేని విధంగా విద్యార్థులకు నమ్మకంతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ స్టూడెంట్స్ అటెండెన్స్ రిపోర్టు యూనిట్ టెస్ట్ మార్కులతో కూడిన స్టూడెంట్స్ ప్రొగ్రెస్ రిపోర్టును కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి విద్యార్థులకు అందించారు. యూనిట్ టెస్ట్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, వొకేషనల్ గ్రూపులో మొదటి, ద్వితీయ ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు ప్రొత్సాహక బహుమతులను అందించారు. కార్యక్రమలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు, సదానందంగౌడ్, నయీం, రమాకాంత్, మల్లేష్, రాజేష్, భీమేష్, శ్రీనివాస్, జుబేర్, మహమూద్ అలీ, లక్ష్మయ్య, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.




## అల్లంపూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మరోసారి ఎమ్మెల్యే అబ్రహం ఖరారు...

**-సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే అబ్రహం**

**ఇటిక్యాల, ఆగస్టు 21 ప్రభాతవార్త:**తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నా సమయంలో సోమవారం నుంచి ముహుర్తం మంచి రోజు కావడంతో 2023 డిసెంబర్‌లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 115 మందితో కూడిన ఒకేసారి ఎమ్మెల్యే అభ్యర్థులను ముఖ్యమంత్రి కేసీఆర్ ఖరారు చేశారు. అందులో భాగంగా అల్లంపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.అబ్రహంను మరోసారి అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా నాపై నమ్మకం ఉంచి మరోసారి అలంపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేసినందుకు ఎమ్మెల్యే అబ్రహం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సందర్భంగా తమ ఎమ్మెల్యేకు మరోసారి టికెట్ ఖరారు కావడంతో నాయకులు అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మె ల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అబ్రహం రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు డాక్టర్ అజయ్‌తో కలిసి సంబురాలు నిర్వహించారు. అదే విధంగా నియోజకవర్గంలోని ఆయా మండలాల ప్రధాన నాయకులు కార్యకర్తలు క్యాంప్ కార్యాలయం వద్ద, పలు గ్రామాల్లో బాణసంచాలు పేల్చి సంబురాలు నిర్వహించుకున్నారు.



## వారంలోగా కొత్త గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు చేపట్టాలి..

**-స్థలాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్..**

**ఇటిక్యాల, ఆగస్టు 21 ప్రభాతవార్త:**మండల పరిధిలోని కొత్త గ్రామ పంచాయతీగా మొగలి రావుల్ చెరువు గ్రామం ఏర్పడగా ఆ పంచాయతీలో నూతనంగా రూ.20 లక్షలతో కొత్త భవనం నిర్మించేందుకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. ఇంకా పనులు ప్రారంభించకపోవడంతో సోమవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ స్థలాన్ని పరిశీలించారు. నెల రోజులుగా గ్రామంలోని సర్వే నెం.7లో ప్రభుత్వ స్థలంలో రెవెన్యూ అధికారులు నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కొరకు స్థలాన్ని కేటాయించగా అయితే ఆ స్థలం మాకు చెందినదని కొందరు అడ్డుకోవడంతో పనులు నేటికి ప్రారంభించలేదు. దీంతో సోమవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ రాఘవ గ్రామాలకు చేరుకొని స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థల వివాదంపై అధికారులతో, గ్రామస్తులతో అడిగి తెలుసుకున్నారు. స్థల పంచాయతీని వారంలోగా పరిష్కరించి త్వరగా పనులు ప్రారంభించేలా చేసుకోవాలని మండల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భాస్కర్‌యాదవ్, ఆర్ఐ సుదర్శన్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ పాండురంగారావు, కార్యదర్శి సుస్మిత, గ్రామ నాయకులు సయ్యద్ తదితరులు ఉన్నారు.



## డీసీఆర్‌బి పనితీరును మెరుగు పరిచేందుకు తెలంగాణ పోలీసులు ప్రత్యేక కసరత్తు..

**- డీజీపీ అంజని కుమార్**

**వనపర్తి టౌన్ ,ఆగస్టు 21, ప్రభాతవార్త:** డీసీఆర్‌బి పనితీరును మెరుగుపరిచేందుకు తెలంగాణ పోలీసులు ప్రత్యేక కసరత్తు ప్రారంభించారని డీజీపీ అంజని కుమార్ అన్నారు. సోమవారం పోలీస్ కమిషనర్లకు జిల్లాల ఎస్పీలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ కార్యాలయంలో డీసీఆర్‌బి వారికి నెల వారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... పోలీస్ వర్టికల్స్‌లో పని చేసే పోలీసు అధికారులను మరింత ఆధునికంగా, ప్రొఫెషనల్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో జిల్లా క్రైమ్ రికార్డ్సు బ్యూరో పనితీరును మెరుగు పరిచేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసులు ప్రత్యేక కసరత్తు ప్రారంభించారని, ప్రతి డీసీఆర్‌బి ఇంచార్జ్‌కి ప్రోగ్రామ్ సమయంలో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. డీసీఆర్‌బి పనిలో రోజు వారీ, వార , పక్షం, నెలవారీ, త్రైమాసిక, అర్ధ సంవత్సరం సంవత్సరానికి సంబంధించిన నివేదికలను చక్కగా ట్యూనింగ్ చేయడం ఇప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి, జిల్లా డీసీఆర్‌బి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, డీసీఆర్‌బి ఎస్ఐ సంతోష్ సిబ్బంది పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డీజీపీ అంజనీకుమార్


పాల్గొన్న జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులు

# కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలి..

## వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి టౌన్ ,ఆగస్టు 21, ప్రభాతవార్త:** ఈనెల 26వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని వనపర్తి జిల్లాలో విజయవంతం చేయడానికి సంసిద్ధులు కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా అధికారులను కోరారు. సోమవారం ఐడివోసిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన సూచించారు. పౌరుల ద్వారా 86 అర్జీలు అందాయి. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాల పనితీరును పర్యవేక్షించాలని ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని మండల ప్రత్యేక అధికారులను కోరారు. దళితబంధు , గృహలక్ష్మి పథకాలతో పాటు వెనుకబడిన తరగతుల వారికి మైనార్టీ వర్గాల వారికి అందించే ఆర్థిక సహాయం అర్జీల విచారణ నివేదికలు త్వరగా అందేటట్లు మండల స్థాయి అధికారులతో సమీక్షించాలని కోరారు. ప్రజావాణి ద్వారా వచ్చే అర్జీలు వారం లోపు సరైన విచారణ జరిపి అర్థవంతమైన వివరాలతో అర్జీదారుకు ఎండార్స్మెంట్ జారీ చేయాలని అన్ని ఎండార్స్మెంట్ కాపీలను ప్రజావాణి సైట్‌లో అప్‌లోడ్ చేయాలని కోరారు. పౌరుల అర్జీల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించిన సహించలేమని అన్నారు.


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



ప్రజావాణి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

# మూడోసారి అధికారం దిశగా బీఆర్ఎస్...

**-ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్ పేరు ఖరారు చేయడంతో కల్వకుర్తిలో సంబురాలు**

**కల్వకుర్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త:**అసెంబ్లీ ఎన్నికల్లో 100కు పైగా సీట్లను గెలుపొంది రాష్ట్రంలో మూడోసారి అధికారం చేపట్టి హ్యాట్రిక్ సాధిస్తామని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన తొలి జాబితాలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేరు ఖరారు కావడంతో కల్వకుర్తి పట్టణంలో పాలమూరు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్‌పార్టీ నాయకులు పెద్ద ఎత్తున చేరుకొని ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తొలి జాబితాలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పేరు ఖరారు చేయడంతో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల తరుపున సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 14 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను ఎంపిక చేశారని, తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత 76 సంవత్సరాల చరిత్రలో జరగని అభివృద్ధి 9-10 సంవత్సరాల కాలంలో సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన పథకాలు సబ్బండ వర్గాల ప్రజలకు అందించారన్నారు. దేశ ప్రజలందరు బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పాలన వైపు చూస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు కైవసం చేసుకొని మరోసారి పార్టీని అధికారంలోకి తీసుకొస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్,బీఆర్ఎస్ నాయులు శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# వనపర్తిలో బీఆర్ఎస్ కార్యకర్తల సంబరాలు..

**- మళ్లీ వనపర్తి ఎమ్మెల్యేగా నిరంజన్‌రెడ్డి గెలుపు తధ్యం - బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్**

**వనపర్తి టౌన్ ,ఆగస్టు 21, ప్రభాతవార్త:** వనపర్తి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడవ సారి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని ఎంపిక చేయడంపై హర్షం వ్యక్తం చేస్తు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున వనపర్తి రాజీవ్ చౌరస్తాలో సంబరాలు జరుపుకున్నారు. సోమవారం మధ్యాహ్నాం తరువాత సీఎం కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల బరిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఎంపిక చేయడంతో వనపర్తి బీఆర్ఎస్ అభ్యర్థిగా నిరంజన్‌రెడ్డిని ఎంపిక చేయడంతో వనపర్తి నియోజకవర్గంలోని నలుమూలల పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రాజీవ్ చౌరస్తాలో సీట్లు పంచి బాణసంచా కాల్చారు. డోలు డబ్బులతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో కూడా రెండోసారి మంత్రి నిరంజన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రానుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, వనపర్తి ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.


సంబరాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

# ఖిల్లాలో ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమం..

**పాల్గొన్న కర్ణాటక బెలూరు శాసన సభ్యులు సురేష్ కుమార్**

**ఖిల్లా ఘణపురం ,ఆగస్టు 21, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమం మండల కేంద్రంలో స్థానిక పద్మశాలి కళ్యాణ మండలంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నవీన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక బెలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే జికె సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో అంతట అవినీతి చెలగాటం ఆడుతుందని , ప్రతి ఎమ్మెల్యే ప్రతి ఎంపీ భూ కబ్జాకోరులుగా అవినీతిదారులుగా కమిషన్‌దారులుగా తయారయ్యారని వేల కోట్లు వందల ఎకరాల భూములు కబ్జా చేశారని చెబుతూ తెలంగాణలో ఒక నీతివంతమైన పరిపాలన కావాలంటే కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని తొమ్మిదిన్నర సంవత్సరాల నరేంద్రమోడీ పాలనలో ఎలాంటి అవినీతి లేకుండా ఉండడం ఎంతో గర్వకారణం అంటూ మరి తెలంగాణలో ఎన్నో పథకాలు పెడుతూ ఏ ఒక్క పథకం కూడా చివరిదాకా చివరి వ్యక్తి దాకా కూడా పోలేదని కేవలం అధికార నాయకుల వెంబడి ఉంటున్న చిన్న లీడర్లకు తప్ప మరి వేరే ఎవరికీ కూడా ఏ ఒక్క పథకం కూడా అందలేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రభాస్, ఇంచార్జీ నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, వెంకట్ రెడ్డి, జింకల కృష్ణయ్య, కర్ణాటక స్టేట్ అధికార ప్రతినిధి హేమంత్, మండల ఇంచార్జ్ శ్రీశైలం , జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు , జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాంరెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆశన్న, మండల ఉపాధ్యక్షులు రామచందర్, సత్యనారాయణ, శాంత ఈదమ్మ, కేశవులు , యువమోర్చా అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, పురుషోత్తం , చక్రవర్తి రాములు , మల్లేష్, దశరథం, రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు రవీంద్రచారి, బూత్ అధ్యక్షులు ఆంజనేయులు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భద్రయ్య, ఈదమ్మ, శాంత కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# లాటరీ ద్వారా మద్యం దుకాణాలు కేటాయింపు..

**- టెండర్ల ప్రక్రియ విజయవంతం : కలెక్టర్ జి రవినాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 21, ప్రభాతవార్త :** లాటరీ ద్వారా మద్యం దుకాణాలకు షాపుల కేటాయింపు ప్రక్రియ ముగిసినట్లు మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్ వెల్లడించారు. మహబూబ్‌నగర్ 54, నారాయణపేట జిల్లా36 మద్యం షాపులకు సంబంధించి సోమవారం నూతన కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన లక్కీ డ్రా ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని, ఈమేరకు దుకాణాలకు కేటాయించినట్లు తెలిపారు. ఉదయం 10గంటలకు ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ డ్రా ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడినట్లు తెలిపారు. లాటరీ ద్వారా షాపు దక్కించుకున్న వారికి కలెక్టర్ ఉత్తర్వుల కాపీని అందజేశారు. ఉదయం 10గంటల నుంచి ప్రక్రియ ప్రారంభం కాగా సాయంత్రం 6గంటల వరకు కొనసాగింది. స్క్రీన్లు, వీడియా రికార్డింగ్ ద్వారా ఎలాంటా పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శంకగా డ్రా నిర్వహించారు. గజిట్ నెంబర్ 1 నుంచి ప్రారంభించి 90వరకు అన్ని షాపులకు లక్కీ డ్రా ద్వారా షాపులను కేటాయించారు.


లక్కీ నెంబర్ చూయిస్తున్న కలెక్టర్ రవినాయక్


షాపు ఉత్తర్వుల కాపీ అందజేస్తున్న కలెక్టర్ రవినాయక్


లక్కీడ్రా కోసం వేచిఉన్న టెండర్‌దారులు

## ఇంటి నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ సిమెంట్, సీకులు అందజేత



**కల్వకుర్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త:**కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, తలకొం డపల్లి జెడ్పీటీసీ ఉ ప్పల వెంకటేష్ పేద కుటుంబాల కు ఇండ్లు నిర్మిస్తూ అండగా నిలుస్తు న్నారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన మబ్బు బాలయ్య ఇంటి నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడంతో సోమ వారం ట్రస్ట్ సభ్యులచే బాలయ్య ఇంటి స్లాబ్ నిర్మాణానికి అవసరమయ్యే సిమెంట్, సీకులను అందించారు. మబ్బు బాలయ్య ఉప ్పల వెంకటేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పురం శేఖర్‌రెడ్డి, వీరస్వామి, గణేష్, సురేష్, దివాకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా పీయూ పీజీ పరీక్షలు



**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు21,ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని ఎనిమిది పరీక్షా కేంద్రాల్లో పీజీ నాల్గో సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఈమేరకు సోమవారం జరుగుతు న్న యూని వర్సిటీ పీజీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.శాంతిప్రియా, ప్రిన్సిపాల్ డా. కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ డా.కృష్ణయ్య సందర్శించారు. ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎక్కడా ఇబ్బందులు లేకుండా ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు తావులేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## నేడు పీయూలో ఎక్స్‌టెన్షన్ లెక్చర్..

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 21, ప్రభాతవార్త :** పాలమూరు విశ్వవిద్యాలయంలో పీజీ కళాశాలలోని సోషల్ సైన్స్ విభాగం వారి ఆధ్వర్యంలో మంగళవారం నుంచి ఎక్స్‌టెన్షన్ లెక్చర్ ప్రారంభంకానున్నది. ఆచార్య సుదర్శన్ పసపులేటి, డా.సుశీల శ్రీనివాస్ ' అన్ ఎక్స్‌టెన్షన్ లెక్చర్ ఆన్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ సోషల్ సైన్సెస్ అండ్ కెరీర్ ప్రాస్పెక్టివ్ ఇన్ ఇండియా అండ్ బియండ్" అనే అంశంపై లెక్చర్ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ కిషోర్,డా. కుమారస్వామి, డా.బండి పర్వతాలు, డా.రాఘవేందర్,డా.గాలెన్న , చంద్రశేఖర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

## సిట్టింగులకే సీట్లు..

**- బీఆర్ఎస్ నాయకుల సంబురాలు..**

**- అసెంబ్లీ టిక్కెట్ల ఖరారుపై హర్షం**

**- పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకున్న పార్టీ శ్రేణులు**


జడ్చర్లలో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 21, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబురాల్లో మునిగితేలుతున్నారు. పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ప్రకటించడంతో సంబురాలు చేసుకున్నారు. మహబూబ్‌నగర్ నుంచి ప్రస్తుతం మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్‌కు, జడ్చర్ల నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, భూత్పూర్ నుంచి ప్రస్తుతం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి ముచ్చటగా మూడోసారి టికెట్ ఇవ్వడంతో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సంతోషానికి అవధుల్లేవు. మహబూబ్‌నగర్, జడ్చర్ల, భూత్పూర్‌లో సంబురాలు చేసుకున్నారు. మహబూబ్‌నగర్‌లో తన వ్యవసాయ క్షేత్రంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తమ తల్లిదండ్రులు శాంతానారాయణగౌడ్ సమాధుల వద్దకు చేరుకుని వారి ఆశీర్వాదం తీసుకున్నారు. నమస్కరిస్తూ హ్యాట్రిక్ విజయానికి ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు నాయకులు పెద్ద ఎత్తున భూత్పూర్ రోడ్డులోని మంత్రి నివాసానికి చేరుకొని సన్మానాలు చేశారు.


భూత్పూర్‌లో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

## పరిగి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మహేష్ రెడ్డిని ప్రకటించడం హర్షణీయం

**-మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి**

**చౌడపూర్ ఆగస్టు21,ప్రభాతవార్త :** పరిగి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొప్పుల మహేష్ రెడ్డిని మరోసారి ప్రకటించినందుకు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ...పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వచ్చే ఎన్నికలలో కూడా గెలిపించుకుంటామని అనునిత్యం ప్రజలంకు అందుబాటులో ఉంటూ,ప్రజా సమస్యలను పరిష్కరించే నాయకుడు,నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పరిచిన పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి ప్రజలు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే అభ్యర్థిగా మహేష్ రెడ్డిని ప్రకటించినదుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**మర్పల్లి ఆగస్టు 21 ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన బేగరి శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందగా అట్టి విషయం తెలుసుకొని ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ కొండల్‌రెడ్డి సోమవారం నాడు శాంతమ్మ అంత్యక్రియలకు 5వేల రూపాయలు పంపగా గ్రామ చర్పంచ్ సురేందర్‌రెడ్డి గ్రామస్తులతో కలసి మృతురాలి ఇంటికి వెళ్లికుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్‌కేఆర్ పంపిన నగాదును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈర్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రశేఖర్ మనోహర్ రవి మహేందర్ శేఖర్ నర్సింలు లక్మయ్య తదితరులు పాల్గోన్నారు.

## పూడూరు మండలంలో ఘనంగా నాగుల పంచమి



పూడూరు మండలం కడ్మూరులో నాగుల విగ్రహాలకు పూజలు చేస్తున్న భక్తులు

**పూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** పవిత్రమైన శ్రావణమాసం మొదటి సోమవారంతోపాటు నాగుల పంచమి సందర్భంగా పూడూరు మండలంలోని వివిధ గ్రామాల్లో వెలసిన ఆలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. గ్రామాల్లో ఉన్న నాగ దేవతలకు మహిళలు పాలు,పెరుగు, వెన్న,నెయ్యి,తదితర పంచామృతంతోపాటు పసుపు,కుంకుమ, కొబ్బరి కాయలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రం సమీపంలోని శ్రీదామగుండం రామలింగేశ్వరాలయం, కడ్మూరు శివాలయం,కంకల్ వీరభద్రేశ్వరాలయం,రాకంచెర్ల శ్రీ యోగానంద లక్ష్మీ నర్సింహ్మస్వామి దేవాలయం,పెద్ద ఉమ్మెంతల్ శ్రీ తిరుమల నాథస్వామి ఆలయం,సోమన్‌గుర్తి రామాలయంలో భక్తులు భారీ ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగడిచిట్టంపల్లి,చెన్‌గోముల్,మంచన్‌పల్లి,తదితర గ్రామాల్లో వెలసిన శివాలయాల్లో భక్తులు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాలకు వెళ్లిన భక్తులకు పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్రంలో ముదిరాజ్‌లకు టికెట్ ఇవ్వకపోవడం సిగ్గుచేటు

**-జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు లొంక నర్సిములు**

**పెద్దేముల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 50 లక్షల మంది ముదిరాజ్‌లు ఉన్న బిఆర్ఎస్‌పార్టీ నుంచి ఒక్క సీటైన ముదిరాజ్‌లకు కేటాయించకపోవడం సిగ్గు చేటని ముదిరాజ్ సంఘం జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు లొంక నర్సిములు ఆరోపించారు. సోమవారం సిఎం కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటిచేసే ఎమ్మెల్యేల టికెట్‌లు ప్రకటించగా అందులో ఒక్క ముదిరాజ్‌కైన టికెట్ కేటాయించకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లొంక నర్సిములు మాట్లాడుతూ సిఎం కేసిఆర్‌కు రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్‌ల ఓట్లు అవసరం కాని వారికి అధికారం అక్కర్లేదా అని ప్రశ్నించారు. జనాభాలో 13 శాతము ఉన్న ముదిరాజ్‌లకు సీట్లు కేటాయించకపోవడం చెంప పెట్టని, అందుకు ముదిరాజ్‌లు ఏకమై బిఆర్ఎస్‌ను బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. మనమంతా విలువైన ముదిరాజ్‌లమని, మనకు అనుకూలంగా ఉన్న పార్టీలకు గెలిపించుకోవాలని అన్నారు. ముఖ్యంగా సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేట్, నియోజకవర్గాల్లో ఉన్న దొరలకు బుద్ది చెపి బిఆర్ఎస్‌కు చరమగీతం పాడాలని అన్నారు.

## దారునివాగుతండాను జిపిగా చేసిన ఎమ్మెల్యే అభినందనీయులు

**-ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన తండా వాసులు**

**పెద్దేముల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** గిరిజనుల కష్టాలను, వారు పడుతున్న బాధలను చూసి దారుని వాగుతాండాను ప్రత్యేక గ్రామపంచాయతీగా చేసిన తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అభినందనీయులని సురేష్ నాయక్ అన్నారు. దారునివాగుతాండా గ్రామపంచాయతీగా ప్రకటించడం పట్ల తాండావాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నేనావత్ సురేష్‌నాయక్, మెగాసింగ్,రవిందర్, భరత్, కిమ్యానాయక్, తారాసింగ్, వీరన్న గోపాల్, బాబు, లచ్యానాయక్, సాయిక్రిష్ణ, రాములు, పాండు, కుమార్ తదితరులు మాట్లాడుతూ దారునివాగుతాండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా చేసిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.

## కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి

**-ప్రజల నుంచి అందిన 113 ధరఖాస్తులు**

**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 113ధరఖాస్తులు అందినట్లు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. డిఆర్‌ఓ హరిప్రియతో కలిసి ప్రజావాణిలో ప్రజల నుంచి ఆయన ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమస్యలను విన్నవించుకోవటానికి ధరఖాస్తులు, ఆర్జీలు ఇవ్వటం జరుగుతుందని వాటిని క్షుణ్ణంగ పరిశీలించి పరిష్కారం ఇవ్వాలని జిల్లా సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమస్యలను తెలుపుకోవటానికి కలెక్టరేట్‌కు వస్తారని క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, అధికారులు



కోట్‌పల్లి మండల కేంద్రంలో తాండూర్ ఎమ్మెల్యే టికెట్ పైలట్ రోహిత్‌రెడ్డికి అవకాశం ఇచ్చినందుకు సంబరాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



సంబరాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నేతలు.



మంబాపూర్‌లో సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

# ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి టికెట్ రావడంతో నేతల సంబరాలు

**కోట్‌పల్లి మండలంలో..**

**కోట్‌పల్లి, ఆగస్టు 21,ప్రభాతవార్త :** కోట్‌పల్లి మండల కేంద్రంలోని సోమవారం నాడు బీఆర్ఎస్ పార్టీ నాయకుల సంబరాలు మునిగి తేలారు. తాండూరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ టికెట్‌ను ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తిరిగి పోటీ చేసే అవకాశం కల్పించినందుకు బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ టపాకాయాలు,పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పతంగి పాండు చిట్టెంపల్లి సదానందం మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి లాలప్ప, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రావిరాల ఆనంద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా, బీసీ సెల్ అధ్యక్షుడు మంగలి నాగేష్, మైనార్టీ నాయకుడు సయ్యద్ అన్వర్, యువ నాయకులు దినేష్, అన్నాసాగర్ కృష్ణ, నర్సింలుగౌడ్, నరసింహులు,దిలీప్, సిద్ది ఉదయ్, ఒగులాపూర్ రాజుమోసిన్,తదితరులు పాల్గొన్నారు.

**తాండూరు పట్టణంలో..**

**తాండూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని మరోసారి బంపర్ మెజార్టీతో గెలిపించుకుంటామని బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంతోష్‌గౌడ్ అన్నారు. తాండూరు ఎమ్మెల్యే టిక్కెట్‌ను మరోసారి రోహిత్‌రెడ్డికి కేటాయించడంపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజనఒతలు తెలుపుతూ తాండూరులో బీఆర్ఎస్ నేతలు సంబరాలు జరుపుకొన్నారు. పట్టణంలోని గాంధీనగర్‌లో పట్టణ ప్రధాన కార్యదర్శి సంతోష్‌గౌడ్ ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు టపాసులు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవుడి ఆశీస్సులతో రోహిత్‌రెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా గెలిచి ఉన్నత పదవులు అదిరోహించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో నాయకులు సాగర్,ప్రశాంత్,నగేష్,సాయి, శ్రీను, భాను,చింటూ.నవీన్ పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో...**

**పెద్దేముల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తాండూరు బీఆర్ఎస్ టికెట్ పైలెట్ రోహిత్‌రెడ్డికి సిఎం కేసిఆర్ ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో సంబురాలు మిన్నంటాయి. తాండూరు ఎమ్మెల్యే టికెట్ రోహిత్‌రెడ్డికి రావడం పట్ల మండలంలోని పెద్దేముల్, మంబాపూర్ తదితర గ్రామాలలో టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి, మంబాపూర్, మారెపల్లితాండా,రెగొండి సర్పంచ్‌లు ఆర్.శ్రావన్, పాండునాయక్, హైదర్, సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్‌లు మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హయంలోనే తాండూరు రూపురేఖలు మారాయని అన్నారు. అభివృద్ది అంటేనే రోహిత్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి అంటేనే అభివృద్ధి అని, అందుకు మరోమారు ఎమ్మెల్యేగా రోహిత్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరిస్తు వారి సమస్యలను పరిష్కరించడానికి ఎనలేని కృషిచేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అని గుర్తుచేశారు. తాండూరు ప్రజల ఆశీర్వాదం రోహిత్‌రెడ్డిపై ఉంచి మరోమారు ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు. రాబోయే ఎన్నికలలో రోహిత్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడమే కాకుండా కేబినెట్ మంత్రిగా చూడాలని భగవంతున్ని ఆకాంక్షించారు. మాజీ మంత్రి, ప్రస్తుతం ఎంఎల్‌సి మహేందర్‌రెడ్డి ముందు సిఎం కేసిఆర్ రోహిత్‌రెడ్డికి టికెట్ ప్రకటించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాధక్రిష్ణరెడ్డి, పల్లె నాగేందర్, ఇబ్రాహీం, యేసు, వాజ్‌పాయ్ అనంతయ్య, ముజీబ్, మారుతి చారీ, తిమ్మగల్ల బాలప్ప, మహేష్ పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదాలతో... ఎంత కష్టపడటానికైనా సిద్ధం

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

**- ముఖ్యమంత్రి కెసిఆర్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను**

**- క్యాంపు కార్యాయలంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

**షాద్‌నగర్, ఆగస్టు 21, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ అభివృద్ధి కోసం ప్రజల ఆశీర్వదాలతో ఎంత కష్టపడటానికైనా సిద్దంగా ఉంటానని, షాద్‌నగరన నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యమని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించి నా పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ రాబోయే సార్వత్రిక ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే టికెట్లను కేటాయించడం ప్రకటించడంతో అందులో షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు మరో సారి అవకాశం కల్పించారు. దీంతో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ముందుగా మీడియా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి వెంటే నా పయానం ఆయన అండదండలతోనే గత మూడు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగిందని, ఇప్పుడు నాల్గోసారి మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి తనకు అవకాశం కల్పించడం చాలా సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్ నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ఈ సారి సహితం గెలుపొంది షాద్‌నగర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజల ఆశీస్సులు, పార్టీ నాయకుల సహకారం ఉండటంతో షాద్‌నగర్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తన వెన్నంటే ఉంటూ ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేస్తున్నానని ఆయన మీడియాకు వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. కేసీఆర్ పాలన గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుందని, ఆయన చేసిన అభివృద్ధిని ప్రజల్లో మరింతగా తీసుకెళుతామని ఆయన వివరించారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు విమర్శలు చేసిన ప్రజలు మాత్రం బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకారా సంఘం ఛైర్మన్ రాజావరప్రసాద్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదాలతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ షాద్‌నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారని, నాల్గో సారి కూడ అంజన్నపై నమ్మకంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించారని, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ఎమ్మెల్యే అంజన్న మరోసారి గెలిపించి అసెంబ్లీకి పంపిస్తామని అన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి సహితం ఎమ్మెల్యే టికెట్ కోసం పోటీ పడ్డా విషయాన్ని ప్రస్తావిస్తూ ఇటీవల ప్రతాప్‌రెడ్డి మీడియా ముఖంగా ఎవరికి టికెట్ వచ్చిన ఒకరిఒకరం సహకరించుకుంటామని అన్నారని, అదేవిధంగా ఇప్పుటు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గెలుపుకు కృషి చేయాలని ఆయన గుర్తు చేశారు. అన్న మాట ప్రకారం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి నిబద్దతగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, ఫరూఖ్‌నగర్ ఎంపీపీ ఖాజాఇద్రీస్, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ పెద్దాయనకే రాజేంద్రనగర్ టికెట్

**-కాబోయే మంత్రి అంటూ బిఆర్ఎస్ నేతల సంబరాలు**



**శంషాబాద్ ఆగస్టు21,ప్రభాతవార్త :** రాబోయే సార్వత్రిక ఎన్నికల కోసం బీఆర్ఎస్ అభ్యర్థులను సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించారు.ముందుగా ఊహించినట్లే రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి ప్రకాష్ గౌడ్ పేరు ఖరారు చేశారు.రెండుసార్లు తెలుగు దేశం పార్టీ నుండి మూడవసారి బీఆర్ఎస్ పార్టీ నుంచి నిలిచి విజయం సాధించిన ప్రకాష్ గౌడ్‌కు వరుసగా నాలుగోసారి బీఆర్ఎస్ పార్టీ నుంచి నిలిచి విజయం సాధించిన ప్రకాష్ గౌడ్‌కు వరుసగా నాలుగోసారి కూడా పోటీ చేసే అవకాశం దక్కింది.నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సంక్షేమం కోసం రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రకాష్ గౌడ్‌కు అధిష్టానవర్గం మరోసారి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ప్రకాష్ గౌడ్‌కు మరోసారి టికెట్ లభించడంతో శంషాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి,నీరటి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో పాలమాకుల గ్రామంలో సంబరాలు నిర్వహించారు.పటాకులు కాల్చి మిఠాయిలు పంచుకొని ప్రకాష్ గౌడ్ జిందాబాద్ కెసిఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.నాలుగో సారి విజయం సాధించగానే ప్రకాష్ గౌడ్‌కు మంత్రి పదవి రావడం ఖాయమని చంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి జేఎంఆర్ శ్రీనివాస్ ,సింగిల్ విండో ఛైర్మన్ శ్రావణ్ గౌడ్ ,ఎంపిటిసి గుడాల ఇందిరా,కృష్ణ గౌడ్,మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దండు ఇస్తారి,పార్టీ నాయకులు కొత్త యాదగిరి రెడ్డి,రాజశేఖర్ గౌడ్,మోహన్ రావు,ఉమ్లా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల నేపథ్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు



కొడంగల్‌లో కవాతు నిర్వహిస్తున్న రాపిడ్ యాక్షన్ ఫోర్స్

**కొడంగల్ రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్తః** రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కొడంగల్ పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి, సీఐ రాములు ఆధ్వర్యంలో మున్సిపాలిటి పరిధిలోని వివిధ వార్డులో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రజల రక్షణ కోసం ముందస్తుగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతులో నియోజకవర్గంలోని వివిధ మండ లాల ఎస్సైలు శంకర్, రమేశ్‌కుమార్, దోమ ఎస్సై రవిగౌడ్, చన్‌గోముల్ ఎస్సై గిరి, కులకచర్ల ఎస్సై శ్రీశైలం, కొడంగల్ ఏఎస్సై బాలకిషన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా గోదారంగనాయకస్వామి కళ్యాణోత్సవం



గోదారంగనాయకస్వామి కళ్యాణంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, భద్రారెడ్డి దంపతులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో శ్రీగోదారంగమన్నార్‌నాయకస్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య తిరుకళ్యాణం నిర్వహించారు. గోదా, రంగమన్నార్‌నాయకస్వామి ఉత్సవ మూర్తులకు భక్తుల గోవిందనామస్మరణ, బాజభజంత్రీల మధ్య కళ్యాణం ఘనంగా జరిగింది. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అండాల్ అమ్మవారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు తీసుకువచ్చారు. దేవస్థానంలో మంత్రి మల్లారెడ్డి దంపతులు ప్రదక్షిణలు చేసి స్వామిని దర్శించుకోగా ఆలయ ధర్మకర్తలు శాలువాతో సన్మానించి ఆశీర్వచన ప్రసాదం అందజేశారు. మంత్రితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. మండలం నుంచే కాక హైదరాబాద్ నగరం నుంచి భక్తులు విచ్చేసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి, డైరక్టర్ ప్రీతిరెడ్డి, మల్కాజ్‌గిరి ఏసీపీ నరేశ్‌రెడ్డి, సర్పంచ్ కాలేరు సురేశ్, ఘట్‌కేసర్ మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు బండారి అంజనేయులు, మెట్టు బాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మంకం రవి, కందుల కుమార్, మేకల నర్సింగ్‌రావు, ఉప సర్పంచ్ ఉప్పు లింగేశ్వర్‌రావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.రమేశ్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, సొసైటీ డైరక్టర్లు చందుపట్ల ధర్మారెడ్డి, గ్యార వెంకటేశ్, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, వార్డుసభ్యులు గుండ్ల అంజనేయులు, ఎర్రోళ్ల శ్రీనివాస్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు అల్లం శంకర్, నాయకులు మేకల దాసు, పి.మల్లికార్జున్‌రాజు, ఆలయ ధర్మకర్తలు లక్షణాచార్యులు, పురుషోత్తమాచార్యులు, శేషాచార్యులు, రాజగోపాలాచార్యులు, పార్థసారథి, రఘునాధచార్యులు, అనంతశేషాచార్యులు, వెంకటాచార్యులు, వేణుగోపాలాచార్యులు, పవనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**-ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీచైర్మన్ తీగల అనితరెడ్డి**



మొక్కలు నాటుతున్న దృశ్యం

**కడ్తాల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** కాలుష్య రహిత సమాజ శ్రేయస్సు కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కడ్తాల్ జెడ్పీ టీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీచైర్మన్ తీగల అనితరెడ్డి, ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలన్నారు. ఈ రోజు నాటిన మొక్కలు భవిష్యత్తులో అడువు లుగా మారి కాలుష్యాన్ని నివారించడంతో పాటు వర్షాలు అధికంగా పడే అవకాశాలు ఉన్నాయని, దీనితో రైతులు పండించే పంటకు సాగునీరు అందుతుందన్నారు. అదే విధంగా తాగునీటికి ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన అన్నార. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివా స్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఆమనగల్లు మార్కెట్ చైర్మన్ శ్రీనివా స్‌రెడ్డి, జెడ్పీటీసీలు విశాల శ్రావణ్‌రెడ్డి, తన్వీర్ రాజు, విజితారెడ్డి, వైస్ ఎంపీపీలు ఆనంద్, అనంతరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గంప వెంకటేష్‌గుప్త, బీఆర్ఎస్ పార్టీ మంల అధ్యక్షులు కంబాల పరమేష్, జైపాల్‌రెడ్డి, పత్యానాయక్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ జోగు వీరయ్య, రవి, భాస్కర్‌రావు, లాలయ్య గౌడ్, శంకర్, సర్పంచ్‌లు గూడురు నర సింహరెడ్డి, సత్యం, తులసీరాంనాయక్, అంబల జంగమయ్య, సులోచన సాయిలు, ఎంపీటీసీ సభ్యులు బొప్పిడి గోపాల్, లచ్చిరామ్ నాయక్, ప్రియ రమేష్, నాయకులు లాయక్ అలీ, ఇర్షద్, కంబాల అంజీ, కల్వకుర్తి నియోజకవర్గ అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## గొర్రెల పెంపకంతో ఉపాధి పెంపొందించుకోవాలి



ఎదులాబాద్‌లో గొర్రెలు పంపిణీ చేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఎడిఏ

**ఘట్‌కేసర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ప్రభుత్వం అందిస్తున్న సబ్సీడీ గొర్రెలతో ఉపాధిని పెంచుకోవాని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ సమీపంలో సోమవారం గొర్రెల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎదులాబాద్‌కు చెందిన 12 మంది, మర్రిపల్లిగూడకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు మొత్తం 18 యూనిట్ల గొర్రెలను ఎంపిపి చేతుల మీదుగా అందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా కందుకూరు మండలం నుంచి తీసుకువచ్చిన గొర్రెలను ఎదులాబాద్ గొర్రెల పెంపకం దారుల సంఘం సహకారంతో లబ్దిదారులకు అప్పగించారు. లబ్దిదారులు యూనిట్ విలువలో 25శాతం చెల్లిస్తే 75 శాతం సబ్సీడీపై గొర్రెలను ప్రభుత్వం అందిస్తుందని జీవాలను అమ్ముకోకుండా పోషించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పశుసంవర్దకశాఖ సహాయ సంచాలకులు మల్లికార్జున్, మండల పశువైధ్యాధికారి పద్మిని, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, జిల్లా గొర్రెకాపరుల సంఘం అధ్యక్షులు మేకల కుమార్, సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, వార్డుసభ్యులు గుండ్ల అంజనేయులు, ఎదులాబాద్ గొర్రెకాపరుల సంఘం ఉపాధ్యక్షులు పుర్రు బస్వయ్య, జేవీఓలు శోభారాణి, భూషన్, నాగునాయక్, శంకర్‌రెడ్డి, గణేశ్, నాయకులు బాల్‌రాజ్, నవీన్, ఆశిష్‌రెడ్డి, జంగయ్యయాదవ్, రాజు, లింగంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే టికెట్ రోహిత్‌రెడ్డికి రావడం హర్షనీయం

**-ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి**

**పెద్దేముల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ టికెట్ సిఎం కేసిఆర్ ప్రకటించడం హర్షనీయమని పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం హైద్రాబాద్‌లో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా ద్యావరి విష్ణు మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యేగా రోహిత్‌రెడ్డి మరోమారు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందడమే కాకుండా సిఎం కేసిఆర్ ఆశీస్సులతో మంత్రిగా కూడా అవుతారని జోస్యం చెప్పారు. ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన వారిలో మాజీ యంపిటిసి కొమ్ము గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సిములు, శ్రీనివాస్‌చారీ తదితరులు ఉన్నారు.

## నారపల్లిలో దాతల సహాయంతో భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని నారాపల్లిలో దాతల సహాయంతో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు చైర్మన్ బి. కొండల్ రెడ్డి సోమవారం కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. నారాపల్లిలోని మహాలక్ష్మిపురంలో దాతల మూడు లక్షల రూపాయలతో దాదాపు 600 ఫీట్ల దూరం మేరకు భూగర్భడ్రైనేజీని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్ ఎస్. సుధాలక్ష్మి, మోటుపల్లి పోచమ్మ, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, స్థానిక నాయకులు అబ్బవతి నర్సింహ, పంగ అయోధ్య, మోటుపల్లి శ్రీనివాస్,ఎస్. శ్రీనివాస్ గౌడ్,రమణ, ఎస్. మాధవరావు, వినోద్ రెడ్డి పాల్గొన్నారు.



పోచారం మున్సిపల్ నారపల్లిలో దాతల సహాయంతో నిర్మిస్తున్న భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన చైర్మన్ కొండల్ రెడ్డి.